ప్రజాశక్తి

మంగళవారం 16 మే 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

విజ్ఞానమా? విహారమా??

- కార్పొరేటర్ల టూర్‌కు ప్లాన్ సిద్ధం
- 31 నుంచి జూన్ 14 వరకు తొమ్మిది ప్రాంతాల సందర్శన
- రూ.50 లక్షలు వ్యయం... ఖర్చు వ్యవహారంలో అంతా గోప్యమే?

ప్రజాశక్తి-విజయవాడ

వేసవి ఎండలు ఎంత తీవ్ర స్థాయిలో మండిపోతున్నాయో...అలాగే నగరంలో సమస్యలు కోకొల్లలుగా ప్రజలను చుట్టుముట్టి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కానీ వాటిని గాలికొదిలేసిన నగరపాలక సంస్థలోని అధికార వైసిపి ఈ నెల 31 సాయంత్రం ఫ్లైట్ ఎక్కి విజ్ఞాన (విహార) యాత్రలకు వెళ్లేందుకు అంతా సిద్ధం చేసుకుంటున్నారు. వీటికి సంబంధించి ఇప్పటికే టిక్కెట్లు మొత్తం బుక్ చేసుకున్నారు కూడా. ఈ నెల 31 సాయంత్రం ప్రయివేటు టూరిస్ట్ సర్వీసులో రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్ చేరుకొని, అక్కడి నుంచి విమానం ప్రయాణం ద్వారా కోలుకొతా, ఎన్‌జిపి, గ్యాంగ్‌టక్, డార్జిలింగ్, మేఘాలయ, గౌహతి, సిక్కిం, షిల్లాంగ్, చిరపుంజి తదితర నగరాలు, పట్టణాలు, పర్యాటక ప్రాంతాలను చుట్టిముట్టి వచ్చేందుకు కార్పొరేటర్లు ఒక టైమ్‌టేబుల్‌ను సిద్ధం చేసుకున్నారు. గత సారి ఇదే పేరుతో ఉత్తర భారతదేశంలోని పలు నగరాలు, పట్టణాలు వెళ్లి వచ్చిన కార్పొరేటర్లు, ఈసారి 9 నగరాలు, పట్టణాలను ఎంపిక చేసుకొని, వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. ఇక ఫ్లైట్ ఎక్కడమే అన్నట్లుగా కార్పొరేటర్లు ఉన్నారు. అధికారం చేతిలో ఉందని ఇష్టారాజ్యంగా విజ్ఞాన (విహార) యాత్రల పేరుతో ప్రజల సొమ్ము అయిన విఎంసి ఖజానా నుంచి అక్షరాల అరకోటి (రూ.50 లక్షలు) వరకు ఖర్చు చేసుకునేందుకు పాలనా పరమైన అనుమతులు అంతా చకచకా చేసేసుకున్నారు. ఈనెల 31న విజయవాడలో బయలుదేరి తిరిగి జూన్ 14న విజయవాడ చేరుకుంటారు. అంటే 15 రోజుల (నెలలో సగం రోజులు) పాటు విజ్ఞాన (విహార) యాత్ర పేరుతో అధికార వైసిపి, ప్రధాన ప్రతిపక్షంనకు చెందిన సుమారు 50 మంది కార్పొరేటర్లు నగరానికి దూరంగా ఉంటారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని...అనేక విమర్శలు వస్తాయనే ఆలోచనతో ...ఇదంతా ఎందుకొచ్చిన గొడవని నగర మేయర్, ఇద్దరు డిప్యూటీ మేయర్లు ఈ టూర్‌కు దూరంగా ఉన్నట్లు తెలిసింది. ప్రజల సొమ్ముతో ఇలాంటి టూర్లకు వెళ్లేందుకు తమ పార్టీ నిబంధనల ప్రకారం విరుద్ధమని గతం (మిగతా 6లో)

ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ మంత్రి పేర్ని నాని, తలశిల రఘురాం

సిఎం పర్యటనను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనుల శంకుస్థాపనకు ఈ నెల 22న వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పర్యటను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్, శాసనమండలి సభ్యులు తలశిల రఘురామ్ పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను మాజీ మంత్రి, మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని), జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జిల్లా ఎస్పీ పి.జాషువా తదితరులతో కలిసి సీఎం పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. తొలుత ఆయన స్థానిక చిలకలపూడి స్విమ్మింగ్ పూల్ సమీపంలో జాతీయ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ శిబిర మైదానం వద్ద ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ, స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో హెలిపాడ్, నోబుల్ కళాశాల ప్రాంగణం, తపసిపూడిలోని పోర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసే స్థలం, పైలాన్ నిర్మాణం, పోర్టు నిర్మాణ సమీపంలోని మరో హెలిపాడ్ తదితర ప్రాంతాలను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్సీ తలశిల రఘురాం అధికారులకు తగు సూచనలు చేశారు. జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరగబోయే కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా ప్రజలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు, తంటిపూడి కవిత థామస్ (మిగతా 6లో)

గడువులోగా పనులు పూర్తి చేయాలి

అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన స్పెషల్ సిఎస్ శ్రీలక్ష్మి

ప్రజాశక్తి-విజయవాడ: అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులతో పాటు స్మృతి వనం నిర్మాణ పనుల్లో ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఢిల్లీ నుంచి వచ్చిన డిజైనర్స్‌ను స్పెషల్ సిఎస్ వై.శ్రీలక్ష్మి ఆదేశించారు. స్వరాజ్యమైదానంలో నిర్మాణం జరుగుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో పాటు ఇతర అధికారులతో కలిసి స్పెషల్ సిఎస్ శ్రీలక్ష్మి సోమవారం పరిశీలించారు. కారిడార్ మొత్తంలో గ్రానైట్ ఫుట్ ఫాత్, ల్యాండ్ స్కేఫ్,కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పరిశీలించిన వై.శ్రీలక్ష్మి. అన్ని భాగాలు కలిపి చాలా జాగ్రత్తగా విగ్రహ నిర్మాణపు పనులు చేయాలని ఆదేశించారు. అనుకున్న సమయానికి అంబేద్కర్ స్మృతివనం, విగ్రహం పూర్తి చేయాలని కాంట్రాక్టర్స్ ని ఆమెను ఆదేశించారు. ఎక్కడ పొరపాట్లు లేకుండా అంబేద్కర్ విగ్రహ నిర్మాణం జరగాలని సూచించారు. ప్రధాన విగ్రహం తో పాటు మిగిలిన పనులు సైతం సమయంలోపు పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు. అవసరమైతే అదనంగా పనిచేసే వారిని ఏర్పాటు చేసుకుని, రాత్రి వేళలలో కూడా పనులు వేగవంతం చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుకున్న సమయానికి అంబేద్కర్ స్మృతివనం, విగ్రహం పూర్తి చేయాలని కాంట్రాక్టర్స్‌ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ఎపిఐఐసి అధికారులు, కెపిసి ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న స్పెషల్ సిఎస్ శ్రీలక్ష్మి, పక్కన కమిషనర్

సర్ ఆర్థర్ కాటన్ సేవలు మరువలేనివి

జయంతి వేడుకల్లో పలువురు వక్తలు

రైటప్: కాటన్ విగ్రహానికి పూల మాల వేస్తున్న ఎమ్మెల్యే విష్ణు

ప్రజాశక్తి-విజయవాడ: అపరభగీరధుడిగా పేరుగడించిన సర్ అర్థర్ కాటన్ 220వ జయంతి వేడుకలు గవర్నర్‌పేటలోని నీటిపారుదల కార్యాలయం వద్ద సోమవారం ఘనంగా జరిగాయి. సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మాజీ వ్యవసాయశాఖా మంత్రి వడ్డె శోభనాద్రీశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, ఇరిగేషన్ ఎస్ఇ తిరుమలరావు, కాంగ్రెస్ నాయకులు కొలనుకొండ శివాజి తదితర ఆయా పక్షాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల సంరక్షణతో ఉమ్మడి కష్ణా జిల్లా సర్వతోముఖాభివద్ధికి కషి చేసిన సర్ అర్థర్ కాటన్ జిల్లావాసుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని పేర్కొన్నారు. బీడు వారిన లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేయడంలో సర్ ఆర్థర్ కాటన్ కషి మరవలేనిదన్నారు. దేశచరిత్రలో తొలిసారిగా కష్ణా, గోదావరి డెల్టాల వ్యవస్థను కాలువ ఆయకట్లు, అలాగే డ్రైనేజీ సదుపాయం, లాకుల వ్యవస్థ నిర్మించి కాలువలలో ప్రవహించే నీరు వధాకాకుండా రైతులకు ఎక్కువ నీరు ఉపయోగపడేలా డెల్టాను రూపొందించిన ఘనులు సర్ ఆర్థర్‌కాటన్ అని కొనియాడారు. ఆయన ఆలోచనలతో సముద్రంలోకి వథాగా పోతున్న నీటిని ఒడిసిపట్టి రైతులకు సాగునీరు అందించడంతో పాటు జల రవాణా కోసం ధవళేశ్వరం ఆనకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. నాలుగు పాయలపై 1847 నుంచి ఐదేళ్లపాటు శ్రమించి 1852 నాటికి సుమారు నాలుగు కిలోమీటర్లు పొడవు గల ఆనకట్ట నిర్మాణం పూర్తిచేశారని చెప్పారు. అలాగే కష్ణా డెల్టా నేడు పాడి పంటలతో దేశంలో అగ్రస్థానంలో నిలిచిందంటే.. అది కాటన్ చలువేనని కీర్తించారు. ఆంధ్ర ప్రాంతాన్ని అన్నపూర్ణగా, రైస్ బౌల్ ఆఫ్ ఇండియాగా మార్చడంలో కాటన్ కషి మరువలేనిదన్నారు.

కాటన్‌కు నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

కాటన్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్

ఇంజనీర్లు స్ఫూర్తిగా తీసుకోవాలి : కలెక్టర్

అపర భగీరథుడు సర్ అర్థర్ కాటన్ సేవలను నేటి తరం ఇంజనీర్లు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. సర్ ఆర్థర్ కాటన్ 220వ జయంతి పురస్కరించుకుని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం సర్ ఆర్థర్ కాటన్ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా డెల్టా రైతులు, ప్రజలకు సర్ ఆర్థర్ కాటన్ చేసిన సేవలను మరువలేనివరన్నారు. ఆయన అందించిన సేవలను తరతరాల నుండి నేటికి గుర్తుంచుకోవడంతో పాటు నేటి తరం ఇంజనీర్లు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. లక్షలాధి ఎకరాల ఆయకట్టుకు నీరు అందించడంలో సర్ ఆర్థర్ కాటన్ చేసిన కృషి వలన డేల్టా ప్రాంతం అన్నపూర్ణగా విరాజిలుతుందన్నారు. కృష్ణాడెల్టా పాడి (మిగతా 6లో)

పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత : రక్షణనిధి

సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి

ప్రజాశక్తి - గంపలగూడెం

పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తోందని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. గంపలగూడెంలోని స్థానిక తూర్పు దళితవాడలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల పాలిట పెన్నిధిగా పనిచేస్తున్నారన్నారు. నవరత్న పథకాల ద్వారా సిఎం జగన్ అన్ని తరగతుల ప్రజల సంక్షేమం కోసం వనిచేస్తున్నారన్నారు. ఆయనకు పేదలంటే ఇష్టమని, అందుకే ప్రతిపక్షాలు సంక్షేమ కార్యక్రమాలపై అనేక విమర్శలు చేస్తున్నా పట్టించుకోకుండా అమలు చేస్తున్నట్లు తెలిపారు. గడపగడపకు తిరిగి పథకాల వివరాలను కరపత్రాల ద్వారా అందజేశారు. పలుచోట్ల మంచినీరు సరిగా అందడం లేదంటూ మహిళలు వాపోయారు. ఈ విషయమై ఎక్కడా క్లారిటీ ఇచ్చిన పరిస్థితులు కనిపించలేదు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ముద్దు..రక్షణనిధి వద్దు

శనివారం గంపలగూడెం ప్రధాన రహదారి ఇరువైపులా గుర్తు తెలియని వ్యక్తులు పాంప్లెట్లను వెదజల్లినట్లు సమాచారం. జగనన్న ముద్దు - రక్షణ నిధి వద్దు అన్న పదాలు ముద్రించబడిన కరపత్రాలు కావడంతో ఈ విషయం వైరల్ అయ్యింది. ఆ నోట ఈ నోట పడి ఈ పాంప్లెట్ విషయం నియోజకవర్గ స్థాయిలో విస్తరించినట్లు సమాచారం. శనివారం స్థానిక తూర్పు దళితవాడలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి దృష్టికి వెళ్లినట్లు సమాచారం. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సదరు కరపత్రంపై పూర్తిస్థాయిలో ఆరా తీసి చర్యలు చేపట్టాలని పోలీసులను ఆదేశించినట్లు సమాచారం.

వైసిపికి భయపడేది లేదు : స్వామిదాస్

ప్రజాశక్తి - గంపలగూడెం

రాష్ట్రంలో వైఎస్ఆర్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు సృష్టించిన భయపడేది లేదని, ఎదురొడ్డి పోరాడతామని తిరువూరు మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాసు అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని అమ్మిరెడ్డిగూడెం నుండి గంపలగూడెం వరకు టిడిపి గంపలగూడెం మండల అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి అధ్యక్షతన సంఘీభావ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా తోటమూలలో స్వామి దాసు మాట్లాడారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకాలకు అంతు లేదన్నారు. ఆయన పాదయాత్ర చేపట్టిన నేపథ్యంలో అప్పటి సీఎం చంద్రబాబు పూర్తిస్థాయిలో భద్రత కల్పించినట్లు తెలిపారు. నేడు ప్రజల అవసరార్థం యువ నేత నారా లోకేష్ బాబు నిర్వహిస్తున్న పాద యాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. అరాచకాలకు రోజులు దగ్గర పడ్డాయని స్వామి హెచ్చరించారు. త్వరలో తమ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందన్నారు. అప్పుడు తమ సత్తా ఏంటో చూపుతామని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఇంచార్జ్ చావల దేవదత్, సీనియర్ నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నల్లగట్ల స్వామిదాస్

మజ్జిగ పంపిణీ హర్షణీయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ప్రతి వేసవిలో విజయవాడ-నూజివీడు మార్గంలో పాదచారుల దాహార్తి తీర్చేందుకు గంపా భూదేమ్మ ట్రస్ట్ మజ్జిగ పంపిణీ చేయడం హర్షణీయమని, మజ్జిగతో పాదాచారులు దాహార్తి తీర్చుకోవాలని తెలుగు యువత మండల అధ్యక్షులు గంపా శ్రీనివాస్ యాదవ్ కోరారు. నున్న గ్రామంలోని పలు సెంటర్లో ట్రస్ట్ చైర్మన్ గంపా బాబూరావు, వారి కుమారుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గంపా శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బాబూరావు మాట్లాడుతూ గత కొన్నేళ్లు గా వేసవిలో మజ్జిగ, మంచినీటిని పాదచారులకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల లీలా కృష్ణ, ఆరేపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గంపా శ్రీనివాస్

వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి - గంపలగూడెం

మండలంలోని గంపలగూడెం, పెనుగొలను గ్రామాల్లో గల గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు ఐదవ రోజు కొనసాగాయి. పెనుగొలనులో సాయిబాబా కమిటీ ఆధ్వర్యంలో సర్ ఆర్థర్ కాటన్ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు రెండు చోట్ల ఇంగ్లీష్ పదాలకు తెలుగు అర్థాలు, తెలుగు పదాలకు ఇంగ్లీష్ అర్థాలు నేర్పించారు. కార్యక్రమాలు ఆయా ఇన్చార్జిలు జ్యోతిర్మయి, ఎస్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట, మైలవరంలో టిడిపి ర్యాలీలు

జగ్గయ్యపేట: టిడిపి జగ్గయ్యపేట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో పాదయాత్ర నిర్వహించారు. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భముగా ఈ యాత్ర సాగించినట్లు టిడిపి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ తెలిపారు. జగ్గయ్యపేట శ్రీరాం రాజగోపాల్ నివాసం నుండి ప్రారంభమైన యాత్ర ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా శాంతినగర్ వైపుగా షేర్ మహమ్మద్‌పేట, రామచంద్రునిపేట రోడ్ లోని కష్మని గుడి వరకు సాగింది. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి పార్టీ ఇంచార్జ్ శ్రీరాం రాజగోపాల్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మైలవరంలో

మైలవరం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం సాయంత్రం మైలవరంలో భారీ బైక్ ర్యాలీ , పాదయాత్రలు నిర్వహించారు. ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు కేక్ కట్ చేశారు. లంకా లితీష్ ఆధ్వర్యంలో తెలుగు యువత ఎల్బీ ఆర్ సి ఈ కళాశాల వద్ద ఉమాకి ఘన స్వాగతం పలికారు. రెడ్డిగూడెం, జి కొండూరు, ఇబ్రహీంపట్నం, మైలవరంలోని పలు గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొనడంతో మైలవరం రహదారులన్నీ పసుపు మయం అయ్యాయి..

మైలవరంలో

ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి - గంపలగూడెం

స్థానిక ఆదర్శ పాఠశాలలో శనివారం డీఎస్సీ-2018, 2008 (ఎంటిఎస్), 1998లో కొత్తగా చేరిన ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. కేవలం సోషల్ సబ్జెక్టుపై ఈ శిక్షణ కొనసాగుతోంది. ఏపీసి మహేశ్వరావు (సమగ్ర శిక్ష), డివైఈవో వెంకటప్పయ్య, (ఎన్టీఆర్)ల సారథ్యంలో ఈ శిక్షణ ఇస్తున్నారు. 134 మంది ఉపాధ్యాయులు హాజరుకాగా పదిమంది రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఐదు రోజులపాటు ఈ శిక్షణ జరుగుతున్నట్లు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఇఒ బి.సోమశేఖర్ నాయక్, హెచ్ఎం శైలజ పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి,మైలవరం

మండలంలోని వెల్వడం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల నిర్వహిస్తున్నట్లు గణపవరం ఏఈ సాంబశివరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వెల్వడం, తోలుకోడు, కీర్తిరాయినిగూడెం గ్రామాల్లో మంగళవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. . వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులను పనులకు పంపొద్దు

ప్రజాశక్తి -తిరువూరు

విద్యాహక్కు చట్టం ప్రకారం బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, ఏ విద్యార్థిని పనులకు పంపవద్దని ఆంగ్ల భాష ఉపాధ్యాయ సంఘ కన్వీనర్ ఎం.రాంప్రదీప్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. తిరువూరు మండలంలోని జి.కొత్తూ రులో గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసంద ర్భంగా రాంప్రదీప్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతుందని, పిల్లల్ని బడుల్లో చేర్పించి, వివిధ విద్యా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సచివాలయ సంక్షేమ సహాయకులు పి.లక్ష్మీ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ కి గాయాలు

జగ్గయ్యపేట: ఆగి ఉన్న లారీని బైకుతో ఢీ కొట్టిన సంఘటనలో పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ తీవ్ర గాయాలపాలయ్యారు. సోమవారం మండలంలోని అనుమంచపల్లిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి సేకరించిన వివరాల ప్రకారం చిల్లకల్లు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ గైడ్ విధి నిర్వహణలో భాగంగా అనుమంచపల్లి గ్రామానికి వెళ్లారు. బైక్‌పై చిల్లకల్లు గ్రామానికి తిరిగి వస్తుండగా అనుమంచిపల్లి గ్రామ సమీపంలో రోడ్డుపై నిలిచి ఉన్న లారీని బైక్ తో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన గైడ్ ను జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.

శిక్షణా శిబిరం

జగ్గయ్యపేట: కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంనందు ఎనిమిదోవ రోజు సోమవారం వేసవి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12. గంటల వరకు విద్యార్థులతో పుస్తకాలు చదివించడం, విద్యార్థులకు కథలు చెప్పటం వంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని మిట్టగూడెంకు చెందిన పిట్టల ఈదమ్మకి ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.1 లక్ష 20 వేల చెక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ (బాజీ), పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న సామినేని ఉదయభాను

ఎమ్మెల్యే మాటతీరు మార్చుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు తాను మాట్లాడే విధానాన్ని మార్చుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు హితవు పలికారు. సోమవారం టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోడూరు మండలం రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నామని ఎమ్మెల్యే రమేష్ బాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కనీసం ఆ గ్రామానికి వెళ్లి అక్కడి ప్రజలు ఇబ్బందులు తెలుసుకోకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా ప్రజలు తమ పాలనతో సంతోషంగా ఉండాలని చెప్పడం మంచి పద్ధతి కాదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రామకృష్ణాపురం గ్రామపంచాయతీలోని ప్రజలకు వేసవికాలంలో పంచాయతీ నిధులతోనూ స్వచ్ఛంద సంస్థల వారు వివిధ రాజకీయ పార్టీల వారు మంచినీటి ట్యాంకర్లు పంపడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు వైసీపీ పార్టీ ద్వారా రెండు ట్యాంకర్లతో నీటిని పంపడం నిజం కాదని ఎన్నికల ముగిసిన తర్వాత మీ ట్యాంకర్లు ఏమైపోయాయని నిలదీశారు. ఎన్నికలు అయిన తర్వాత పంచాయతీల ద్వారా ట్యాంకర్లను పంపడానికి గ్రామపంచాయతీలో నిధులు లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రికి దక్కిందన్నారు. ఎమ్మెల్యేగా తమ ప్రవర్తన చూసిన దాతలు నేడు ట్యాంకర్లను పంపడం కూడా మానేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, పార్టీ కార్యదర్శి కర్ర సుధాకర్, ఘంటసాల రాజమోహనరావు, పెదపాలెం సర్పంచ్ దున్న రాజేష్, బర్మా శ్రీనివాసరావు, గుంటూరు వినయ్, రేపల్లె కృష్ణారావు, కొల్లూరి ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

104 ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి-గన్నవరం

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర పిలుపులో భాగంగా సోమవారం ముస్తాబాద్‌లో వైద్యాధికారి సంధ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. 104ను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని 104 ఉద్యోగుల పెండింగ్ లో ఉన్న రెండు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని, బఫర్ ఉద్యోగులకు బకాయి ట్రావెలింగ్ అలవెన్స్ వెంటనే చెల్లించాలని బదిలీల సౌకర్యం కల్పించాలని కోరారు. తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కృషాణజిల్లా కోశాధికారి బి.సుబ్బారావు (డ్రైవర్), ఉమా పాల్గొన్నారు.

మండల వైద్యాదికారికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఉద్యోగులు

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS,KHAMMAM

ARB. NO.132 OF 2015

M/s.Kapil Chits (Kosta) Private Limited,H.NO.1-7,R.V.Complex 1st Floor, Madhira, Khammam District, Represented by its Branch Foreman, CH.Narasimha Rao, S/o, Gurulingam, Age:32 Years, Occ. Foreman Of above.

...DISPUTANT

VERSUS

Mr.Mohammad Saeed, & 4 Other

To

Opponent No.1. Mohammad Saeed, S/o, Moosa, Age: Years, OCC: Business, R/O H.No.31-32, Near RTC Bus Stand, Nandigama Post & Mandal, Krishhna District.

Opponent No.5. Mohammad Jaibe, W/o, Sadhik Ali, Age:50 Years, Occ: R/o Yellandu Post, Khammam District.

Whereas the disputant file the above Arbitration/Dispute for the recovery of the money against you and others and where as the above Arbitration/Dispute No.132/2015 is posted to 30-05-2023 for your appearance.

Take Notice that in default of your appearance is person or through Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date on at 11-30 AM the matter will be determined setting you exparte.

Deputy Registrar of Chits,
Chit Arbitrator,
Khammam.

IN THE COURT OF THE IIIrd ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA

I.A. NO.440/2014 IN O.S. NO.553/2014

Between:

D. Sambasiva Rao ... Petitioner/ Plaintiff

AND

Devalla Ramana and Seven Others .... Respondents / Defendants

To,

1. Vevilla Sivamma, W/o Malli, Nayamgate, Challapalli Bangalow, Vijayawada.. R-5
2. Komiri Samba, W/o Durga Rao, R/o Near Chinababu Kottu, Maseed Road, Taraka Nagar, Krishna Lanka, Vijayawada ... R-6
3. Komiri Durga, W/o Anji, R/o Near Chinababu Kottu, Maseed Road, Taraka Nagar, Krishna Lanka, Vijayawada ... R-7

పై నెంబరు ఐ.ఏ.లోని 5,6 మరియు 7వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ యొక్క హాజరు నిమిత్తము ది.13-6-2023నకు వాయిదా అయి వున్నది. కావున మీరందరూ పై తేదిన ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

కునుకు రాజశేఖర్, న్యాయవాది,
గాంధీనగర్, విజయవాడ-3

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

ప్రజాశక్తి-అవనిగడ్డ

మండల పరిధిలోని అశ్వరావు పాలెం గ్రామానికి చెందిన రేపల్లె కృష్ణకుమారి(62) సోమవారం గ్రామంలోని చెరువు వద్ద కాళ్లు కడుక్కునేందుకు వెళ్ళగా ఒక్కసారిగా విద్యుత్ తీగలు తెగి పడటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలిసిన వెంటనే విద్యుత్ శాఖ వారు విద్యుత్ సరఫరా నిలిపివేసి మృతి చెందిన మహిళను ఒడ్డుకు చేర్చారు. ఆమె భర్త గతంలోనే మరణించగా ఇద్దరు కుమారులు ఉన్నారు. ఒక కుమారుడు మానసిక వికలాంగుడు కాగా మరో కుమారుడు హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేసుకుంటూ అక్కడే నివసిస్తున్నాడు. దీనితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

క్రీడాకారులకు దుస్తులు అందజేత

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

మచిలీపట్నంకు చెందిన రెల్లి యూత్ క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు అందచేశారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో స్థానిక బెరాకా మినిస్ట్రీస్ కిరణ్ పాల్ సౌజన్యంతో నేడు జరిగే క్రికెట్ టోర్నమెంటులో పాల్గొనే క్రీడాకారులకు జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ చేతుల మీదుగా జెర్సీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిరణ్ పాల్ మాట్లాడుతూ క్రీడాకారులు పట్టుదలతో ఆడి గెలిచి కప్పుతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం వెంకటేశ్వరులు తదితరులు పాల్గొన్నారు.

అందజేస్తున్న జెసి, డిఆర్ఓ తదితరులు

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM

DISPUTE NO. 101 OF 2016

M/s.Kapil Chits (Kosta) Private Limited,H.NO.1-7, R.V.Complex 1st Floor, Madhira,Khammam District, Represented by its Branch Foreman, CH.Narasimha Rao, S/o, Gurulingam, Age:32 Years, Occ. Foreman Of above.

....DISPUTANT

VERSUS

Mrs.Loka Lakshmi, & 5 Others

To

Opponent No.1. Loka Lashmi, W/o. Satya Narasimha Rao, Occ: Business, R/o.Beside Sidda Reddy Bazar, Jammibanda,Khammam Town & Dist.

Opponent No.5. Yelavarthi Sarat Babu, S/O Rama Mohan Rao, Occ: Prop: Lakshmi General Stores. R/o.D.No. 6-993/1, Santhi Nagar, Jaggayyapeta, Krishna District.

....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 46,**974**/ - against you and others and where as the above Arbitration/ Dispute is posted to 30-05-2023 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM

DISPUTE NO. 310 OF 2013

M/s.Kapil Chits (Kosta) Private Limited,H.NO.1-7, R.V.Complex 1st Floor, Madhira,Khammam District, Represented by its Branch Foreman, CH.Narasimha Rao, S/o, Gurulingam, Age:32 Years, Occ. Foreman Of above.

...DISPUTANT

VERSUS

Mr. Mohhamd Khaja Mohiddin, & 5 Others

To

Opponent No.1. Mohammad Khajamohiddin, S/O Mohiddin, OCC: Foultry Form. R/O H.NO: 31-32,RTC Bus Stand, Nandigama Post & Mandal, Krishna District.

Opponent No.2. Gaddam Venkata Ramana Dass, S/O Parandhama Dass, OCC: Teacher, PS Kondrapadu. R/O H.NO: 53-1-304, Kristu Rajpuram, Vijayawada, Krishna District

Opponent No.3. Mattukoyya Raja Sekhar, S/O Vandanam, OCC: Teacher, ZPHS Tadinada, R/O H.NO: Near Madhu Kalyan Mandapam, Vijayawada.

Opponent No.6. Siram Siva Rao, S/O Nagaiah, OCC: VRO Rajupalem. R/O: Jilugumadu (P), Madhira (M), Khammam District.

...OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 3,55746/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to 30-05-2023 for your appearance. Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

TIRUVURU NAGARA PANCHAYAT

INVITATION FOR EXPRESSION OF INTEREST (EOI) TENDERS

Roc no:138-1/2023/E1 **Dt:15.05.2023**

The Commissioner, Tiruvuru Nagara Panchayat Invites Quotations for the following Projects from 16.05.2023 to 29.05.2023

The Commissioner, Tiruvuru Nagar Panchayat invites an expression of Interest from interested consultancies for Preparation of DPR/Conducting Relevant Studies for Providing Infrastructure facilities House Service Connections, Water supply and Distribution network for weaker colonies of Tiruvuru Nagar Panchayat including O&M and providing house service connections and strengthening of existing 250 KL RCC ELSR, 150 KL RCC ELSR and 200 KL RCC ELSR in Tiruvuru Nagar Panchayat under AMRUT 2.0.

Interested firms/Agencies may apply with the following details

1.Company Profile, 2.Similar Nature of assignments completed and on hand with Description, No. and Amount during past 5 years, 3.Key Professionals available in the areas of the assignment, 4.Equipment/instruments and software available submitted to Tiruvuru Nagar Panchayat office on or before 29.05.2023 by 4:00 PM through post/in person.

For further details, Contact Executive Engineer Public Health Vijayawada, AE Tiruvuru Nagar Panchayat during working hours or over Phone No:-9398948583.

Address: Office of the Municipal Commissioner, Tiruvuru Nagar Panchayat, Tiruvuru

Sd/- Commissioner,
Tiruvuru Nagara Panchayat

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM

DISPUTE NO. 423 OF 2021

M/s.Kapil Chits (Telangana) Private Limited,H.NO.1-7, R.V.Complex 1st Floor, Madhira,Khammam District, Represented by its Branch Foreman, P. Anvesh, S/o, Venkateswar Rao, Age: 32 Years, Occ. Foreman Of above.

...DISPUTANT

VERSUS

Mr.Podili Paul, & 2 Others

To

Opponent No.1. Podili Paul, S/o.Chinna Narasimhulu, Age: 37 Years, Occ: Private Employee, Yamini Durga Fashions, Guntur, R/o.H No:2-570, Gurram Jashuva Colony, Near FCI Back Side, Ongole, Prakasham District.

Opponent No.2. Kaniganti Rajesh Kumar, S/o. Devadas, Age: 36 Years, Occ: Office Sub- Ordinate, The Executive Engineer Agriculturer Marketing, R/o. H.No.43-19-4, Block No-89, New Ajith Singh Nagar, Beside Power Station, Vijayawada.

Opponent No.3. Podili Mahesh, S/o. Rama Rao, Age: 38 Years, Occ: Business, Yamini Durga Fashions, Guntur, R/o.H.No.10-28, CM Road, Raithupeta, Nandigama, Krishna District.

...OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 79,**941**/ - against you and others and where as the above Arbitration/ Dispute is posted to 30-05-2023 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM

DISPUTE NO. 417 OF 2021

M/s.Kapil Chits (Kosta) Private Limited,H.NO.1-7, R.V.Complex 1st Floor, Madhira,Khammam District, Represented by its Branch Foreman, CH.Narasimha Rao, S/o, Gurulingam, Age:32 Years, Occ. Foreman Of above.

...DISPUTANT

VERSUS

Mr. Podili Mahesh, & 2 Others

To

Opponent No.1. Podili Mahesh, S/o. Rama Rao, Age: 39 years, OCC: Yamini Durga Fashions, Guntur, R/O.H.No.10-26, C.M.Road, Raithupeta Village, Nandigama Mandal, Krishna District.

Opponent No.2. Kaniganti Rajesh Babu, S/O. Devadas, Age: 37 years, OCC: Office Sub- Ordinate, A.G. Marketing BZA, R/O. H.No.43-19-4, Block No.89, New Ajith Singh Nagar, Beside Police Station, Vijayawada Town, Krishna District.

Opponent No.3. Podili Yamini Durga, W/O. Mahesh, Age: 31 years, OCC: Yamini Durga Fashions, R/O. H.No.10-26, CM Road, Raithupeta Village, Nandigama Mandal, Krishna District.

...OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 1,54,277/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to 30-05-2023 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

పర్యావరణ పరిరక్షణకు జీవనశైలి మారాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: ప్రతి వ్యక్తి తన జీవనశైలిని మార్చుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం మిషన్ లైఫ్ 2022-23 లైఫ్‌స్టైల్ ఫర్ ది ఎన్విరాన్‌మెంట్ లో భాగంగా ప్రతి వ్యక్తి తన జీవన విధానాన్ని మార్చుకోవడంపై కలెక్టరేట్‌లోని పింగళివెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా మన జీవన శైలిలో కొన్ని మార్పులు తీసుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందన్నారు. ఆహార ఆలవాట్లలో జంక్‌ఫుడ్స్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుకుని పుప్పుదాన్యాల వినియోగాన్ని పెంచుకోవాలన్నారు. గ్రామాలలోని చెరువుల పూడిక తీయడం ద్వారా నీటి నిల్వ పెరిగి భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. నీటిని ఎక్కువగా వినియోగించుకునే పంటలకు బదులుగా పప్పుధాన్యాల పంటలను ప్రోత్సహించడం, రసాయన ఎరువులకు బదులుగా సేంద్రియ ఎరువులను వాడడం, పంట పొలాలలో నీటి వృధా కాకుండా పంపు సెట్లను ఆటోమెటిక్ సెన్సార్ ద్వారా నియంత్రిండం, వ్యక్తి గత వాహనాలకు బదులుగా ప్రజారవాణా అయిన బస్సులు, సెకిళ్ళను ఉపయోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఇంజన్ ఆఫ్ చేయడం, విద్యుత్‌ను పొదుపు చేసేందుకు ఎల్ఇడి బల్బులను వాడడం, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణ అనుకూల గుడ్డ సంచులను వినియోగించడం వంటి వాటిపై సంబంధిత శాఖల అధికారులు, ప్రజలు,

స్కేటింగ్ క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్

వ్యాపారస్థులు, విద్యార్థులు, రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో కె.మోహన్‌కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ టి.ప్రసాదరావు, జిల్లా అటవీ శాఖ అధికారి ఎవిఎస్‌ఆర్‌కె. అప్పన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్కేటింగ్ విజేతలకు అభినందన

కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం రోలర్ స్పీడ్ స్కేటింగ్ విజేత చిన్నారి యల్లపు తనూష, కోచ్ చంటిలు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఏప్రిల్ 27వ తేది నుండి మే 2వ తేది వరకు చండీఘర్‌లోని మొహాలి నందు జరిగిన ఆర్‌ఎస్‌ఎఫ్ఐ- ఇండియా స్కేట్ ఫస్ట్ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్పీడ్ స్కేటింగ్ 5 నుండి 7 సంవత్సరాల వయస్సు గ్రూప్ పోటీలలో నగరంలోని దుర్గాగ్రహారానికి చెందిన చిన్నారి యల్లపు తనూష రెండు విభాగాలలో బంగారు మరియు రజిత పతాకాన్ని సాధించడం పట్ల కలెక్టర్ వారిని అభినందించారు.

అర్జీలను పరిష్కరించాలి

అర్జీదారుల నుండి స్వీకరించిన అర్జీలపై సంబంధిత అధికారులు త్వరితగతిన స్పందించి సకాలంలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్‌లు ఆర్జీదారుల నుండి 97 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనలో ఆర్జీదారుల నుంచి స్వీకరించిన ఆర్జీలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు తక్షణమే స్పందించి త్వరితగతిన పూర్తి చేసిన్నట్లయితే స్పందన అధికారులపై ప్రజలకు విశ్వాసం మెరుగు పడుతుందని కలెక్టర్ అన్నారు. దీని ద్వారా స్పందన కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం నేరవేర్చినట్లవుతుందన్నారు. వేసవి కాలంలో దూర ప్రాంతం నుంచి వచ్చిన ఆర్జీదారుడు ఎటువంటి ఆసంతృప్తికి లోను కాకుండా సంతృప్తిని చేందే విధంగా సంబంధిత అధికారుల ద్వారా పరిష్కారం చూపాలని దీని వలన ప్రభుత్వం పైన ప్రభుత్వ అధికారుల పైనా ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. అర్జీదారుడు మరల ఆదే సమస్యను స్పందనకు సమర్పించకుండా ఎటువంటి సమస్యనైనా సకాలంలో పరిష్కరించాలన్నారు. వీలైనంత వరకు గ్రామ, మండల స్థాయిలోని సమస్యలను అక్కడిక్కడే పరిష్కరింప చేయాలని జిల్లా అధికారుల వద్దకు రాకుండా స్థానికంగా పరిష్కరింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విజయవాడ: గవర్నర్‌పేటలోని దాస్ ఆటో సర్వీస్ సెంటర్‌లో ది విజయవాడ టూ వీలర్స్ మెకానిక్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్

అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నగర అధ్యక్షులు ఆంజనేయదాస్ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రజలకు సుగంధి వాటర్, మజ్జిగ, కూలింగ్ వాటర్ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎం.డి ఫిరోజ్, సెక్రెటరీ జానీ, వైస్ ప్రెసిడెంట్ కృష్ణ, ఎం.డి కాలేషా, అల్లాబక్షు, చుక్కా భాస్కర్, ప్రేమ్‌కుమార్ నాయుడు పాల్గొన్నారు.

నాలుగెకరాల గడ్డివాము దగ్ధం

విస్సన్నపేట: విస్సన్నపేట మండలం తాతకుంట్ల బక్కనుగుంటవాయలో ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు కలిసి నాలుగెకరాల వరిగడ్డి దగ్ధమైంది. స్థానిక రైతులు వెంటనే స్పందించి మంటలను అదుపు చేశారు. ఈ సందర్భంగా విస్సన్నపేట మండలం రైతు సంఘం కార్యదర్శి గద్దల రామకృష్ణ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రభుత్వం బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

కుక్కల దాడిలో దూడ మృతి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మున్సిపాలిటీ పరిధిలోని అనాసాగరం 20వ వార్డులో సోమవారం తెల్లవారుజామున ఒక రైతు ఇంటిలో కుక్కలు దాడి చేయడంతో దూడ మృతిచెందింది. అర్ధరాత్రి సమయంలో గేదెలపై కుక్కలు దాడి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఐదుసార్లకు పైగా గేదెలపై కుక్కలు దాడి చేయడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చెందుతున్నారు. కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జెసికి రైతుల ఫిర్యాదు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిని వరి, మొక్కజొన్న పంటలను దళారులు తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారని కొండూరు తెలుగు రైతు తోట నాగమల్లేశ్వరరావు సోమవారం స్పందన కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. మొక్కజొన్నను మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నూకల పేరుతో, తరుగు కింద ధాన్యం ఒక బస్తాకు ఐదు కిలోల వరకు తగ్గిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

స్పందనకు 86 ఫిర్యాదులు

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి ఎస్‌హెచ్ఒలు చర్యలు తీసుకోవాలని రూరల్ డిసిపి వేజెండ్ల అజిత ఆదేశించారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ వారి కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులతో పాటు ఆయా స్టేషన్ల పరిధిలో నమోదు అయిన పిర్యాదుల పరిష్కారానికి డిసిపి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఇస్తున్న అర్జీలను స్వీకరించి, వారు చెప్పే అంశాలను సావధానంగా వినాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత పోలీస్టేషన్ ఎస్‌హెచ్ఒలు శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. మొత్తం 86 ఫిర్యాదులను స్వయంగా డిసిపి స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

డెంగ్యూపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-విజయవాడ: డెంగ్యూ వ్యాధిపై ప్రజల్లో అవగాహన తీసుకొచ్చి దాని నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. డెంగ్యూవ్యాధిపై అవగాహన కల్పించే ప్రచార గోడపత్రికను (పోస్టర్)ను నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్‌తో కలిసి మేయర్ సోమవారం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రజారోగ్య విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (జనరల్) యం.శ్యామల, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పి.రత్నావళి, సిటీ ప్లానర్ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు.సి.డి) శకుంతల, బయాలజిస్ట్ సూర్యకుమార్ పాల్గొన్నారు.

హిందూ హైస్కూల్ ఎన్‌సిసి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఉయ్యూరు విశ్వశాంతి పబ్లిక్ స్కూల్‌లో ఈనెల 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించిన సిఏటిసి క్యాంపులో కొత్తపేట ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ ఎన్‌సిసి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల శ్రీనివాసరావు తెలిపారు. మొత్తం ఆరు విభాగాలలో బహుమతులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన ఎనిమిదవ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సిసి క్యాడెట్‌లకు అభినందన కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్రిల్ పోటీల్లోను, రేంజ్ ఫైరింగ్‌లోను, టగ్ ఆఫ్ వార్ పోటీ విభాగాలలో ద్వితీయ బహుమతులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా క్లాసికల్ నత్యం పోటీలలో బాల సరస్వతి, ప్రణీత రెడ్డిలు ప్రథమ స్థానంలో నిలవగా వారిరువురిని వచ్చే ఏడాది జనవరి రిపబ్లిక్ క్యాంపుకు పంపించేందుకు క్యాంపు కమాండింగ్ ఆఫీసర్ శివశంకరన్ కషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కీబోర్డు ప్లేయింగ్, గ్రూప్ డాన్స్ విభాగంలో బహుమతి సాధించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులను పాఠశాల కమిటీ ప్రథమ కార్యదర్శి కెఎల్‌వి మోహన్‌రావు ప్రత్యేకంగా పాల్గొని అభినందించారు. అదేవిధంగా విద్యార్థులకు శిక్షణఇచ్చిన పాఠశాల ఎన్‌సిసి అధికారి బి. బ్రహ్మేశ్వరరావును అభినందించారు. హిందూ హైస్కూల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చిట్టూరి ఆనందరామ సుధాకర్, గోపిశెట్టి మల్లయ్య విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

ఇగ్నోలో పిజి, డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో జులై 2023 నుంచి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికి ఆన్ లైన్ ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్, డిగ్రీ, డిగ్రీ ఆనర్స్, పీ.జీ. డిప్లమా, డిప్లమా మరియు సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విజయవాడ ప్రాంతీయ కేంద్రం ఇంచార్జ్ రీజనల్ డైరెక్టర్ డా. కె. సుమలత సోమవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే సీఏ కోర్స్ చదువుతున్న విద్యార్థులకు ఇగ్నో నిర్వహించే ప్రత్యేక బి.కాం మరియు ఎంకామ్ కోర్సులకు కూడా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ 30 జూన్, 2023 అని తెలిపారు. పీ.జి రెండవ సంవత్సరం, డిగ్రీ రెండవ, మూడవ సంవత్సరం మరియు సెమిస్టర్ విధానంలో చదివే విద్యార్థులు రీ-రిజిస్ట్రేషన్ ఫీజును ఆన్లైన్ ద్వారా జూన్ 15వ తేదీ వరకు చెల్లించవచ్చుని, అలాగే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు బి.ఏ మరియు బి.కాం డిగ్రీ కోర్సులకు ఫీజు మినహాయింపుతో ఆన్‌లైన్ ద్వారా కొత్త అడ్మిషన్ మరియు రీరిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుని తెలిపారు. ఇతర వివరాలకు ఇగ్నో వెబ్ సైట్‌ని గాని లేదా కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చు అని తెలిపారు.

'యువగళం'కు మద్దతుగా పాదయాత్రలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: నారా లోకేష్ పాదయాత్రకు పోలీసులు, ప్రభుత్వం అనేక అడ్డంకులు సష్టించినప్పటికీ వాటిన్నంటినీ అధిగమిస్తూ లోకేష్ ముందుకు సాగినట్లు మైనార్టీ నాయకులు ఎం.ఎస్. బేగ్, రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ తెలిపారు. యువగళం పాదయత్ర 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా నియోజకవర్గ కో-ఆర్డినేటర్, పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) ఆదేశాల మేరకు ఎం.ఎస్. బేగ్ టీం టీ డీ.పీ పశ్చిమ నియోజకవర్గం ఆధ్వర్యంలో సోమవారం పశ్చిమ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. తొలుతగా పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి పాదయాత్రను ప్రారంభించారు. పాదయాత్ర వన్‌టౌన్ జెండా చెట్టు సెంటర్ నుండి పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు పాదయాత్ర కొనసాగింది. పాదయాత్రలో యువగళం జెండాలు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నల్లపాటి రాము తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** పరిటాల సమీపంలో గల ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నుండి జాతీయ రహదారిపై కంచికచర్ల టిడిపి కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. పరిటాలలోని ఎన్టీఆర్, దేవినేని రమణ, తంగిరాల ప్రభాకరరావు, కోగంటి వెంకటేశ్వరరావు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, మాజీ ఎంపిపి పరిటాల భాగ్యలక్ష్మి, అల్లడి కోటేశ్వరరావు, నాయకులు మూరకొండ ఏడుకొండలు, షేక్ షబ్బీర్, వేమా వెంకట్రావు, మాగంటి పుల్లారావు, తంగిరాల పద్మ, వేమా వెంకట్రావు పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో...

పరిటాలలో...

బీసీలను అణగదొక్కుతున్న సిఎం జగన్ : రవీంద్ర

ప్రజాశక్తి -కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్రంలో జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత బీసీలను అణగ దొక్కుతున్నారని మాజీ మంత్రి,

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణరావు

టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు విమర్శించారు. స్థానిక పార్లమెంట్ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాటాలడారు. రాష్ట్రంలో బీసీలకు వెన్నుదన్నుగా ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీయేనన్నారు. నందమూరి తారక రామారావు తెలుగుదేశం ఆవిర్భవించినప్పటి నుంచి బీసీలకు రాజకీయాల్లో పెద్దపీట వేసి 20 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. బీసీలకు రాజకీయ ప్రవేశంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఎన్టీఆర్ ఆలోచనలను వారసత్వంగా తీసుకున్న నారా చంద్రబాబు నాయుడు ఆ రిజర్వేషన్ 34 శాతం పెంచి తెలుగుదేశం పార్టీ అంటే బీసీల పార్టీ అని చెప్పుకునే లాగా చేశారన్నారు. బీసీల అభివృద్ధి కోసం అనేక సంక్షేమాలు పథకాలు ఏర్పాటు చేసి వారికోసం ప్రత్యేకంగా కార్పొరేషన్లు వాటి చైర్మన్లు, ప్రత్యేకంగా నిధులు కూడా కేటాయించి వాటి ద్వారా బీసీల అభివృద్ధిలో బ్యాక్ బోన్ గా చంద్రబాబు నాయుడు నిలిచారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీల అభివృద్ధిని కాల రాస్తూ వారికోసం ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాలను నిలిపేశారన్నారు. బిసిలపై చేస్తున్న దాడులు, అక్రమ అరెస్టులను నిలిపివేసి బీసీల అభివృద్ధికి గత సంక్షేమ పథకాలను పునఃప్రారంభించి వాటి కోసం ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ బీసీ విభాగం తరపున పోరుబాట పడతామని ఈ హెచ్చరించారు. రాష్ట్ర బీసీ సెల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వేణుగోపాల్ మాట్లాడారు. ఈ సమావేశంలో మచిలీపట్నం పార్లమెంటరీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు వంక వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు మొర్ల ప్రసాద్,కృష్ణాజిల్లా బీసీ సాధికారక కన్వీనర్ వేముల దుర్గారావు,జంపన శ్రీనివాసరావు, శివకోటి రాజేంద్రప్రసాద్, కొక్కిలిగడ్డ నాగ రమేష్ ,లంకె నారాయణ ప్రసాద్ ,శివ సత్యనారాయణ గారు, లంకె శేషగిరి రావు,ప్రసాద్ సూర్యనారాయణ, గోకుల్ శివ, కాగితా గోపాలరావు, అక్కు మహంతి రాజా తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలపై టిడిపి వినతి

ప్రజాశక్తి-కోడూరు

రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని గ్రామాలోల త్రాగునీటి సమస్య పరిష్కరించాలని కోడూరు మండల టిడిపి నేతలు మండల పరిషత్ కార్యాలయం వద్ద స్పందన కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో పాండురంగారావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న తీవ్ర ఎండలకు తీర ప్రాంతాలకు మంచినీటి సౌకర్యం సక్రమంగా అందడం లేదని రామకృష్ణాపురం, ఇరాలి,

వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

బసవవానిపాలెం, ఊటగుండం, గ్రామాలకు పైపుల ద్వారా వచ్చే మంచినీరు సరిగ్గ రాక మట్టితో కలిసిన నీరు రావటం వలన ఆ గ్రామస్తులు అనారోగ్యాలకు పాలవుతున్నారని తెలిపారు. ఇటీవలన మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆ గ్రామాలను పర్యటించి మంచినీటి సమస్యల గురించి గ్రామస్తుల ద్వారా తెలుసుకున్నారని, గ్రామస్తులు తమ ఇబ్బందులను సవివరముగా వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కోడూరు మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, దేవనబోయిన వెంకటేశ్వరరావు, పూతబోయిన శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీకృష్ణ, అద్దంకి పాండురంగారావు, మేకా రమేష్, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, జానీ తదితరులు పాల్గొన్నారు.

తెల్లజొన్న కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం సావరగూడెంలో రైతులు పండించిన తెల్ల జొన్న పంటను కొనుగోలు చేసి ప్రభుత్వం వెంటనే మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జనసేనపార్టీ నాయకులు చిమట రవివర్మ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రంలో వినతి పత్రం సోమవారం అధికారులకు ఇచ్చారు. జొన్న పంటను రోడ్లు మీద పోసి 20 రోజులైందనీ, వైసీపీ ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి మద్దతు ధర ఇప్పించాలని రవివర్మ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు బండ్రెడ్డి రవి పచ్చిపాల లక్ష్మణ్, పసుమర్తి చంద్రశేఖర్, సంధ్య, నాగరాజు, అడ్డగిరి రామకృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మేలు చేయటమే నా ఆశయం : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

నిరుపేద కుటుంబాలకు మేలు చేయడం

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీ

ద్వారా వారి కళ్ళల్లో ఆనందం నింపడమే తన ఆశయమనీ, సిపిఎం కుటుంబానికి చెందిన తన తండ్రి రమేష్‌చంద్ చెప్పిన మాటలను ఆచరణలో చూపుతున్నానని గన్నవరం శాసనసభ్యులు డాకటర్ వల్లభనేని వంశీమోహన్ అన్నారు. వైసీపీ నియోజకవర్గ కార్యాలయంలో బాపులపాడు మండలం కోడూరుపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఉమామహేశ్వరపురంలో చాలా కాలంగా ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్న పేదలు 63 మందికి పొజిషన్ సర్టిఫికెట్లను ఎమ్మెల్యే వంశీ సోమవారం అందజేశారు. లబ్ధిదారులను పేరుపేరునా ఆయనే పిలిచి పొజిషన్ సర్టిఫికెట్లు అందజేశారు. బాపులపాడు మండలానికి చెందిన వైసీపీ నాయకులు, సిపిఎం నాయకుల చేతుల మీదుగా వాటిని పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ ఎంతోకాలంగా నిరుపేదలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని ఉంటున్నారన్నారు. వారికి ప్రభుత్వం పక్కా ఇల్లు కట్టించాలంటే పొజిషన్ సర్టిఫికెట్ అవసరమైందన్నారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి రెవెన్యూ అధికారుల ద్వారా పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పించామని ఆయన వివరించారు. పేద కుటుంబాలు ఉండడానికి ఇల్లు, తినడానికి తిండి ఉంటే చాలని అనుకుంటారని, వారి కోరికలను నెరవేర్చడానికి నిరంతరం తాను శ్రమిస్తూనే ఉంటానని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న సంకల్పంతో నియోజకవర్గంలో వేలాదిమందికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన విషయం గుర్తు చేశారు. అందరూ పక్కా ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొన్నిచోట్ల లే అవుట్లలో అభివృద్ధి పనులు చేపట్టడం ఆలస్యం అవుతుందన్నారు. ఈ నెలలో సదరు పనులు చేపట్టి పేదలు ఇల్లు కట్టుకునేలా మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుందని తెలిపారు. పేదవాడికి ఏ కష్టమొచ్చినా అది తీర్చడానికి వంశీ ఉన్నాడనే విషయాన్ని నియోజకవర్గంలో ప్రతి కుటుంబం గుర్తుపెట్టుకోవాలని ఆయన పేర్కొన్నారు. పలువురు మహిళలు మాట్లాడుతూ ఎంతో కాలంగా ఏ నాయకుడు, ప్రజాప్రతినిధి చేయలేని పనిచేసి తమ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే వంశీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండలానికి చెందిన వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సిపిఎం నాయకులు, వాలంటీర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు : జెసి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రజల నుండి అందే స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాధిజిత సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సంయుక్త కలెక్టర్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శివ నారాయణ రెడ్డిలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను ఎంతో ఓపిగ్గా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా అపరాజితసింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత నిస్తోందన్నారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందన అర్జీల పరిష్కారం పై తరచూ సమీక్షిస్తున్నారన్నారు. జిల్లా స్థాయి నుండి క్షేత్రస్థాయి వరకు అధికారులు వారికి సంబంధించిన స్పందన అర్జీలను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం పనికిరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ డ్వామా ఐసిడిఎస్ పిడిలు పిఎస్ఆర్ ప్రసాద్, జి వి

అర్జీలను స్వీకరిసుతన్న జెసి అపరాజితసింగ

సూర్యనారాయణ స్వర్ణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, సర్వే భూ రికార్డుల ఏడి గోపాల్, జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర రావు, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి సరస్వతి, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, సిపిఓ వై శ్రీలత, ముడావిసి రాజ్యలక్ష్మి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు సేవా భావం అభినందనీయం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఉన్న దానిలో పలువురికి సహాయ పడాలనే వెంకటేశ్వరావు ఆలోచన అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు పేర్కొన్నారు. కృష్ణాజిల్లా కలెక్టరేట్‌లో జరుగుతున్న స్పందన

మజ్జిగ పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్ పి.రాజబాబు

కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని గత సంవత్సరం కాలం నుండి డిఆర్ఒ సిసి తూము. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇప్పటి వరకు ఈ కార్యక్రమములో భాగస్వాములైన వారిని కలెక్టర్ పి.రాజా బాబు అభినందించారు. సోమవారం ఉదయం కష్ణా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు కలెక్టరేట్లోని ప్రతి ఒక్క ఉద్యోగి సేవా కార్యక్రమములో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆరొ ఎం.వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏ.ఓ. ప్రసాద్, హారనాథ్, ఉద్యోగ సంఘ నాయకులు శ్యామ్‌నాథ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

సెలవుల్లో కళాశాలలు తెరిస్తే చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణా యూనివర్శిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలకు 2023 ఈనెల ఒకటో తేదీ నుంచి వేసవి సెలవులు ప్రకటించిందనీ, కొన్ని డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు అమలు

డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లుకు ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఇలాంటి డిగ్రీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు ప్రభుత్వానిన డిమాండచేశారు. ఇప్పటికే వేడి తీవ్రత పెరిగి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొనిన కళాశాలలకు ఇవి ఏమీ పట్టడం లేదనీ, పెరిగిన ఉష్ణోగ్రతలు, వడగాలుల దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వర్సిటీ ప్రకటించిన సెలవులు అమలు చేయాలని విజ్ఞప్తిచేశారు.. వర్సిటీ ఆదేశాలను అమలు చేయని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు సి హెచ్ రాజేష్,డివిజన్ నాయకులు వి.కీర్తి ఉన్నారు.

ఆనందేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-గుడివాడ

స్థానిక బేతవోలులోని శీ గంగా పార్వతీ సమేత ఆనందేశ్వరస్వామి వారి దేవస్థానంలో కల్యాణోత్సవాలు సోమవారం ఘనంగా ఆలయ అర్యకులు మామూళ్లపల్లి ఫణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సీతంరాజు వెంకట సీతారామాంజనేయదాస్, ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. శ్రీ స్వామి వారిని పెండ్లి కుమారునిగా శ్రీ అమ్మవారిని పెండ్లి కుమార్తెగా అలకరించి పూజలను నిర్వహించినట్లు తెలిపారు. బుధవారం రాత్రి శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

విజ్ఞానమా? విహారమా??

నుంచి కూడా దూరంగా ఉంటూ వస్తున్న సిపిఎం ఈ సారి కూడా వెళ్లేది లేదని ఆ పార్టీ ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు స్పష్టం చేసినట్లు తెలిసింది. అయితే సందట్లో సడేమియా అన్న చందంగా పలువురు మహిళా కార్పొరేటర్ల భర్తలు కూడా ఈ టూర్‌కు బయలుదేరుతున్నట్లు తెలిసింది. ఇదే సమయములో విఎంసిలో ఒక స్థాయిలో ఉన్న ఒక నాయకుడి సన్నిహితుడిని సైతం తీసుకెళ్తున్నట్లు చర్చ జరుగుతోంది. వీరి ఖర్చు ఎవరి భరించాలనే దానిపై అధికారపక్షం తర్జన భర్జన పడుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో అత్యధిక మంది కార్పొరేటర్లు టూర్‌కెళ్లేందుకు అంతా సిద్ధం చేసుకుంటున్నారు. ఒక వైపున ప్రజలు తీవ్రమైన సమస్యల్లో కొట్టుమిట్టాడుతా ఉంటే వాటిని పరిష్కరించాల్సిన అధికార వైసిపి, ప్రజలెట్లా పోతే తమకేంటి... అధికారం ఉండే లోపే అన్నీ చుట్టేసొద్దాం... అనే ధోరణితో అత్యధిక మంది (వైసిపి, టిడిపి) కార్పొరేటర్లు నగర కమిషనర్‌పై ఒత్తిడి పెంచి...టూర్‌కు అవసరమైన (సుమారు అరకోటి) డబ్బును ఓకే చేసేసుకున్నట్లు తెలిసింది. టూర్‌కు సంబంధించి భారీ స్థాయిలో చేసే ఖర్చు వ్యవహారంలో అత్యంత గోప్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. కార్పొరేటర్ల టూర్‌కు సంబంధించి భారీ మొత్తంలో ఖర్చు చేసే సమయంలో ఆయా నగరాలు, పట్టణాలు, పర్యాటక ప్రాంతాలను కార్పొరేటర్లను తీసుకెళ్లి, తీసుకురావడానికి ప్రయివేటు టూరిస్ట్ సంస్థలను విఎంసి ముందస్తుగా ఆహ్వానించాల్సి ఉంటుంది. దీనిలో ఎవరైతే తక్కువకు కోడ్ చేస్తారో అలాంటి ప్రయివేటు టూరిస్ట్ సంస్థతో విఎంసి ఒప్పందం చేసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం తప్పని సరిగా "కొటేషన్"ను పేపరు ప్రకటన ద్వారా కానీ, లేదా విఎంసి నోటీసు బోర్డులో నోటీసును పెట్టి వెల్లడించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ ఇలాంటి ప్రక్రియకు, పారదర్శకతకు పాతరేసి, పాలకవర్గంలోని ఒకరిద్దరికీ తెలిసిన ప్రయివేటు టూరిస్ట్ సంస్థకు నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఆ సంస్థతో ఒప్పందం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. విచిత్రమైన పరిస్థితి ఏమిటంటే... ప్రయివేటుకు చెందిన ఒకే టూరిస్ట్ సంస్థ నుంచి మూడు కొటేషన్లను విఎంసి అధికారులకు ఇచ్చినట్లు తెలిసింది. రూ.85 వేలు, రూ. 88 వేలు, రూ.90 వేలు చొప్పున... ఇలా మూడు కొటేషన్లు ఇచ్చినట్లు తెలిసింది. గతంలో కూడా ఇదే సంస్థ కావడం గమనార్హం. టూర్‌కు సంబంధించి తీసుకెళ్లి, తీసుకురావడానికయ్యే ట్రావెలింగ్ ఖర్చులు, భోజనాలు అన్నీ కలుపుకొని ఒక్కొక్క కార్పొరేటర్‌కు రూ. 85 వేలు చొప్పున ఆ ప్రయివేటు సంస్థ కోడ్ చేసిన దాని ప్రకారం విఎంసి అంగీకరించినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే విఎంసి సొమ్మును మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తూ, అడ్డగోలు నిర్ణయాలు చేసుకుంటూ పోతున్న దశలో...భారీ మొత్తంలో చేసే ఖర్చు వ్యవహారంలో అన్ని విధాలుగా క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం వెళ్లాల్సిన నగరపాలక సంస్థ కమిషనర్ వ్యవహారశైలి పట్ల కూడా విపక్షాలే కాకుండా అధికార పక్షంలోని ఒకరిద్దరు కార్పొరేటర్లు సైతం తప్పుపడుతున్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ... అత్యంత జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకునే కమిషనర్ కూడా ఈ వ్యవహారంలో ఎందుకని ఇలా వ్యవహరిస్తున్నారనే చర్చ విఎంసి అధికారుల్లో సైతం లేకపోలేదు. ఒక వైపున నిధుల సమస్య, పన్నుల భారాలు, నిలిచిపోయిన అభివృద్ధి పనులు, అమలు కానీ సమ్మర్ యాక్షన్‌ప్లాన్ ఇలా అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్న నేపథ్యంలో విజ్ఞాన (విహార) యాత్రల పేరుతో భారీ మొత్తంలో ప్రజల సొమ్మును ఖర్చు చేసేందుకు ఎవరిచ్చారు అధికారమంటూ విపక్షాలు ప్రధానంగా సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు ప్రశ్నిస్తున్నారు.

ఎండ తీవ్రతకు ఎయిర్‌టెల్ సెల్‌టవర్ దగ్ధం

ప్రజాశక్తి-విజయవాడ: మండుతున్న ఎండల తీవ్రతకు అగ్నిప్రమాదం చోటు చేసుకొని ఎయిర్‌టెల్ సెల్ టవర్ పూర్తిగా దగ్ధమైన ఘటన రాణిగారితోట బాలాజినగర్‌లో సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయములో చోటు చేసుకుంది. కొత్తపేట స్టేషన్ ఫైరాఫీసర్ తలశిల శ్రీనివాసరావు మాట్లాడుతూ...ప్రస్తుతం భగభగమండే ఎండల తీవ్రతకు టెంపరేచర్ పెరిగిపోయి బాలాజీనగర్‌లోని వల్లూరి శ్రీకాంత్ బిల్డింగ్‌పైన ఏర్పాటు చేసిన ఎయిర్‌టెల్ సెల్ టవర్ పూర్తిగా అగ్నికి ఆహుతి అయిందని అన్నారు. సెల్‌టవర్‌కు ఏర్పాటు చేసిన షెడ్‌తో పాటు యాంటినాలు, వైర్లు, జనరేటర్, సెల్ టవర్ మొత్తం ఫైర్‌లో దగ్ధమయ్యాయన్నారు. దీనిని వి వంశీ అనే అతను నిర్వహిస్తున్నాడన్నారు. ఈ ప్రమాదం కారణంగా 10 లక్షల వరకు నష్టం వాటిల్లవచ్చునని అధికారులు వివరిస్తుండగా, నిర్వహుకులు మాత్రం రూ. 30 లక్షల వరకు నష్టం ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. ఇంకా పూర్తి నష్టం అంచనాలు తెలియాల్సి ఉందని అధికారులు వివరిస్తున్నారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే కొత్తపేట ఫైర్‌స్టేషన్‌కు చెందిన లీడింగ్ ఫైర్‌మెన్ సిహెచ్ విజయ్‌కుమార్, వారి సిబ్బంది, అగ్నిమాపక వాహనంతో వెళ్లి మంటలను ఆర్పేశారు. గాలి ప్రభావం లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది.

సిఎం పర్యటనను జయప్రదం చేయండి

నోబుల్, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సలార్ దాదా, ఆర్డీవో ఐ. కిషోర్, తహసిల్దార్ సునీల్ బాబు, మునిసిపల్ కమిషనర్ చంద్రయ్య, యువజన నాయకుడు పేర్ని కష్ణమూర్తి (కిట్టు), పలువురు కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జులు, పలువురు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్ అర్థర్ కాటన్ సేవలు మరువలేవిని

పంటలతో అగ్రస్థానంలో నివలడానికి కారణం కాటన్ దొర చలువేఅన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్నపూర్ణగా చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఉభయ గోదావరి జిల్లాలలో కరువు కాటకాలను నిర్మూలించడానికి గోదావరి నది పై దవలేశ్వర బ్యారేజ్ నిర్మించి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలను సశ్యశామలం చేశారని ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు గుర్తు చేశారు.

చెస్ టోర్నమెంట్‌లో వజ్రాక్ష ప్రతిభ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఈ నెల 11 నుండి 15వ తేదీ వరకు అనంతరపురంజిల్లాలో జరిగిన రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో

విజయవాడకు చెందిన ఎస్ఆర్ఆర్ చెస్ కోచింగ్ విద్యార్థి తేజా వజ్రాక్ష అండర్-9 కేటగిరిలో బంగారు పతకాన్ని సాధించాడని కోచింగ్ సెంటర్ నిర్వాహకులు తెలిపారు. మొత్తం 9య రౌండ్లకుగాను ఆరు పాయింట్లు సాధించిన తేజా వజ్రాక్ష కానూరులోని స్కాట్స్‌స్పైన్ స్కూల్‌లో నాల్గో తరగతి చదువుతున్నాడని తెలిపారు. టోర్నమెంట్ అనంతరం జరిగిన అభినందన కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.వి.శర్మ, అనంతపురం జిల్లా ఎస్పి శ్రీనివాసరావు, తేజా వజ్రాక్షకు బహుమతిని అందచేశారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఉదయ్‌కుమార్ నాయుడు, టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ , కృష్ణాజిల్లా సెక్రటరీ యన్.ఎం.ఫణికుమార్ అభినందించారు.

53వ డివిజన్‌లో పోతిన పర్యటన

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం 30వ రోజు కార్యక్రమం 53వ డివిజన్ అధ్యక్షులు పొట్నూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాయల్ హోటల్ వద్దనుండి ప్రారంభించి 53వ డివిజన్‌లోని పలు ప్రాంతాలలో పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ ప్రసుత్త ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అదృష్టం కొద్దీ ఎమ్మెల్యే అయ్యారన్నారు. యిన వెలంపల్లి గాలి మాటలు మాట్లాడితే ఉపేక్షించేది లేదని అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో వారాహి వాహన పూజా కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గం నుంచి భారీఎత్తున ప్రజలు తరలివచ్చారని ఆరోజే వెలంపల్లి ఓటమి ఖరారు అయిందని అన్నారు. జనసేన నాయకురాలు మల్లెపు విజయలక్ష్మి మాట్లాడుతూ కాపుల్ని మోసం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. పవన్ కళ్యాణ్ మీద అవాకులు చవాకులు పేలితే కాపు మహిళలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రేఖపల్లి శ్రీను, పిల్లా శ్రీకాంత్, నాగూర్, మోహన్ రావు, డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ, తిరుపతి అనూష, సిగానంశెట్టి రాము, ఆకుల రవిశంకర్, రెడ్డిపల్లి గంగాధర్, షేక్ అమిర్ బాష తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 122 OF 2021

M/s.Kapil Chits (Telangana) Private Limited,H.NO.1-7, R.V.Complex 1st Floor, Madhira,Khammam District, Represented by its Branch Foreman, P. Anvesh, S/o, Venkateswar Rao, Age: 32 Years, Occ. Foreman Of above.
....DISPUTANT

VERSUS

Mr.Podili Mahesh, & 3 Others

To

Opponent No.1. Podili Mahesh, S/o. Rama Rao, Age: 37 years, Occ: Business In Guntur, R/o.H.No.10-26, CM Road, Rythupeta, Nandigama Town & Mandal, Krishna Dist: 521185.
Opponent No.2. Kaniganti Rajesh Babu, S/o. Devadas, Age: 35 years, Occ: Office Sub- Ordinate Vijayawada, R/o. D.No.43-19-4, Block.No.89, New Ajit Singh Nagar, Beside Power Station, Vijayawada Dist: 520015.
Opponent No.3. Tunuguntla Ramesh, S/o. Sambasiva Rao, Age: 41 years, Occ: Business, R/o.H.No:2-103, Pallagiri Main Bazar, Nandigama Town & Mandal, Krishna Dist: 521185.
Opponent No.4. Podili Yamini Durga, W/o. Mahesh, Age: 29 years, Occ: Sarees Sales At Nandigama, R/O. H.No: 10-26, Rythupeta, CM Road, Nandigama Town & Mandal, Krishna Dist: 521185.
....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 2,**28,491**/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to 30-05-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 130 OF 2015

M/s.Kapil Chits (Kosta) Private Limited,H.NO.1-7, R.V.Complex 1st Floor, Madhira,Khammam District, Represented by its Branch Foreman, CH.Narasimha Rao, S/o, Gurulingam, Age:32 Years, Occ. Foreman Of above.
...DISPUTANT

VERSUS

Mr. Katta Krishna Kishore, & 6 Others

To

Opponent No.1. Katta Krishna Kishore,S/O Padmvathi, Age: 45 Years, OCC: Finance Business.R/O H.No.6-57,Cherukumallivari Street, Madhira Post & Mandal,Khammam Distirct.
Opponent No.2. Vasi Reddy Ramesh,S/O Bhadraiah, Age: 54 Years, OCC: Sr.Asst.,Treasuries and Accounts Department.Vijayawada. R/O:H.No.74-26-212,Ashok Nagar, Vijayawada,Krishna Distirct.
Opponent No.3. Valabaneni Radha Krishna,S/O Sankaraiah, Age: 59 Years, OCC: Veternery Department, Illuru.R/O:H.No.6-57,Cherukumallivari Street,Madhira Post & Mandal Khammam Distirct.
Opponent No.4. Vajinepalli Mallikarjuna Rao,S/O Bala Krishna, Age:44 Years,OCC:Whole Sale Kirana Shop.R/O:H.NO.12-367/1, Ladak bazar,Madhira Post & Mandal,Khammam Distirct
...OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 99,802/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to 30-05-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 371 OF 2016

M/s.Kapil Chits (Kosta) Private Limited,H.NO.1-7, R.V.Complex 1st Floor, Madhira,Khammam District, Represented by its Branch Foreman, CH.Narasimha Rao, S/o, Gurulingam, Age:32 Years, Occ. Foreman Of above.
....DISPUTANT

VERSUS

Mrs. Amarlapudi Radha Rajani & 3 Others

To

Opponent No.1. Amarlapudi Radha Rajani, W/o James, Age: 40 Years, Occ: Private Employe, R/o H.No. 13-75, Sanjeevaiah Nagar, Kanchi kacherla Post & Mandal, Krishna District.
Opponent No.3. Batchu Srinivasa Rao, S/o Guravaiah, Age: 49 Years, Occ: Teacher, MPUPS, Veerulapadu, R/o. Near Sivalayam Temple, Kanchikacherla Post & Mandal, Krishna District.
Opponent No.4. Timmasarthi Lakshman Rao, S/o Tirupataiah, Age: 45 Years, Occ: Teacher, MPUPS, Veerulapadu, R/o.Near Ammavari Temple, Kanchikacherla Post & Madhira, Krishna District.
.....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 12,583/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to 30-05-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 358 OF 2021

M/s. Kapil Chits (Kosta) Private Limited, H.NO.11-5-7/3/1, 2nd Floor, Wyra Road Z.P.Center, Khammam Town & District, Represented by its Foreman, G.Raju S/o Kumara Swamy, .Age: 35 Years, Occ: Foreman Of above,
...DISPUTANT

VERSUS

Mr. Pingali Venkatrami Reddy, & 6 Others

To

Opponent No.1. Pingali Venkatrami Reddy, S/O. Veera Reddy, Age: 33 years, OCC: Sleeping Partner Emperiend Education Pvt.Ltd., R/O. H.No.2-51,Adluru(V),Shobanadri Gudem(P),Mallecheruvu (M),Nalgonda Dist.
Opponent No.3. Kothapalli Shoban Babu, S/O. Venkata Narayana, Age: 32 years, OCC: Special Forse Constable-4596, Hyderabad, R/O.H.No.18-192/16, Teachers Colony, Near Saraswathi Temple, Huzur Nagar, Suryapet District.
Opponent No.4. Nadimidodla Mahipal, S/O.Bhemaiah, Age: 32 years, OCC: Driver Operator, Fire Station Ibrahim Patnam, R/O. H.No.4-43, V.P Velchal, Mominpet Mandal, Hyderabad, Ranga reddy District.
Opponent No.5. Parimi Ravi Kumar, S/O. Devasahayam, Age: 56 years, OCC: SGT Teacher, Kanchikacherla, R/O. H.No.3-59, Kattens Kottage, Nandigama, Krishna District.
....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs. 1,46,132/-** against you and others and where as the above Arbitration/ Dispute is posted to 30-05-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

టిడిపి ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీలు

ప్రజాశక్తి-యంత్రాంగం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తయిన సందర్భంగా కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాల్లో సోమవారంనాడు సంఘీభావ యాత్రలు, ర్యాలీలు నిర్వహించారు.

గన్నవరం : వైసీపీ ప్రభుత్వం ఓడిపోతేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని టిడిపి రాష్ట్ర నేత కొనకళ్ల

మచిలీపట్నంలో

మొవ్వలో

గన్నవరంలో

చల్లపల్లిలో

నారాయణరావు అన్నారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు సంఘీభావంగా సోమవారం గన్నవరంలో టిడిపి నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **ఉయ్యూరు:** టిడిపి ఉయ్యూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు. టీడీపీ ఉయ్యూరు మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు మాట్లాడారు. వంద రోజుల యువగళం పాదయాత్రకు గుర్తుగా గ్రామానికి చెందిన ముస్లిం మహిళకు ఉపాధి నిమిత్తం వడ్డే బసవరాజ్యం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో తోపుడు బండి అందజేశారు. టిడిపి నాయకులు దూసర అజయ్‌కుమార, కొల్లి రాజగోపాల్ , పాలడుగు మాధవీలత, బాలాజీ, లక్ష్మారెడ్డి, ప్రవీణ్, వంశీ, పాలడుగు భాస్కర్, నగేశ్, షేక్ ఖాసింబీ తదితరులు పాల్గొన్నారు. **మొవ్వ :** స్థానిక టిడిపి శ్రేణులు తలపెట్టిన సంఘీభావ పాదయాత్ర కోలాహలంగా సాగింది. సోమవారం మొవ్వ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా ,మచిలీపట్నం పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర ,మండల అధ్యక్షులు ఎల్ రామలింగేశ్వర రావు ,పార్టీ బిసి సెల్ నాయకులు వీరంకి వెంకట గురుమూర్తి ,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు పెదపూడి ఆనంద్ ,తాతినేని చినపూర్ణ ,తాతా నారాయణరావు ,తదితరుల నేతృత్వంలో యాత్ర ప్రారంభమైంది. కోసూరు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ పాదయత్రలో నియోజకవర్గం లోని అన్ని మండలాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **చల్లపల్లి :** సోమవారం సాయంత్రం చల్లపల్లి ఎన్టీఆర్ పార్కు నుంచీ లక్ష్మీపురం ఎన్టీఆర్ విగ్రహం వరకు చేపట్టిన పాదయాత్రకు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. పాదయాత్రలో పాల్గొన్న మండలి బుద్ధప్రసాద్ కు మహిళలు హారతులు ఇచ్చి తిలకం దిద్దారు. చల్లపల్లిఎన్టీఆర్ పార్క్ నుండి లక్ష్మి పురం ఎన్టీఆర్ విగ్రహం వరకు పాదయాత్ర అట్టహాసంగా కొనసాగింది. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, టీడీపీ రాష్ట్ర నాయకులు కొనకళ్ల బుల్లయ్య, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్, నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచీ టీడీపీ నేతలు, కార్యకర్తలు ఎత్తున పాల్గొన్నారు. **కలెక్టరేట్ (కృష్ణా) :** నారా లోకేష్ యువగళం 100వ రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా మచిలీపట్నంలో మాజీమంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో సోమవారం సంఘీభావ పాదయాత్ర టిడిపి కార్యకర్తల ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు. స్థానిక దేశాయి పేట గడ్డిబజార్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు 7.కిలోమీటర్లు నిర్వహించిన సంఘీభావ యాత్రలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అలజడి మొదలు : పిన్నమనేని బాబ్జీ

గుడివాడ : అడ్డంకులు అధిగమిస్తూ, విశేష ప్రజాధరణతో ముందుకు సాగుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా 100 రోజులు పూర్తి చేసుకోవడం పట్ల గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జి) అభినందనలు తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పలు ప్రాంతాల్లో లోకేష్ పాదయాత్రకు పోలీసులు, ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టించినప్పటికీ వాటిన్నంటినీ అధిగమిస్తూ, అడుగడుగునా జననీరాజనాలతో పాదయాత్ర ముందుకు సాగడం ఆయన పట్టుదలకు నిదర్శనమన్నారు.

ఫిర్యాదుదారులకు న్యాయమందిస్తాం: ఎస్పి

మచిలీపట్నం అర్బన్ : స్పందన ఫిర్యాదులు సత్వరమే విచారణ చేసి చట్టపరిధిలో న్యాయ మందిస్తామని జిల్లా ఎస్పీ పి జాషువా అన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో సమస్యలతో వచ్చిన ప్రజల నుండి స్వయంగా ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్య గూర్చి దిగులు చెందకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. సత్వరమే విచారణ జరిపి పరిష్కారం అందించడానికి జిల్లా పోలీసు శాఖ ఎళ్ళవేళలా సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఫిర్యాదులు సానుకూలంగా స్పందించి నిర్ణీత సమయం లోపల చట్టపరిధిలో పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు.

క్రీస్తు బోధనలు ఆచణీయం : బిషఫ్

అవనిగడ్డ : క్రైస్తవ విశ్వాసులు ప్రతి ఒక్కరూ మానవత్వంతో జీవిస్తూ తోటి వారి పట్ల కరుణ, దయ, జాలి చూపాలనీ, తద్వారా క్రీస్తు బోధనలను ఆచరించడం అవుతుందని విజయవాడ మేత్రాసన బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు బోధించారు. ఆదివారం అవనిగడ్డలోని సీతయలంక ఆర్‌సిఎం చర్చి వద్ద తిరు కుటుంబ దేవాలయ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. 180 మంది చిన్నారులను బిషఫ్ జోసఫ్ రాజారావు అభినందించారు. అనంతరం అన్న సమారాధన జరిగింది. తిరుకుటుంబ విచారణ గురువు సురేష్ మెర్లతోపాటు కోడూరు, నాగాయలంక, యేసు పురం, లక్ష్మీపురం, కూచిపూడి, మచిలీపట్నం, పామర్రు, గుడివాడ, రేపల్లె, భట్టిప్రోలు విచారణ గురువులు కోడూరు, నాగాయలంక, అవనిగడ్డ మండలాలకు చెందిన క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

అన్నదానం ప్రారంభం

చల్లపల్లి : శ్రీ హనుమత్ జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక నారాయణరావు నగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, ఆయన తనయుడు మండలి వెంకట్రామ్ సోమవారం పూజలు చేశారు. ఆలయ కమిటీ పెద్దలు అనగాని నాగేశ్వరరావు సోదరులు అతిథులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, టీడీపీ నేతలు రావి చిట్టి, షేక్ నభీ ఘోరి, మోర్ల శివ, గుడివాక పుండరీకాక్షుడు, మేడికొండ రవిబాబు, కె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పనులు పూర్తయ్యేలా చూడాలి

పెడన : ె ఎ డ ి న నియోజకవరగంలో పెండింగ్‌లో ఉనన వివిధ అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్ కోరారు. పెడన నియోజకవర్గంలో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ రాజబాబుతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్‌ను ఆదర్శంగా తీసుకుని పెడన నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధికార యంత్రాంగం పూర్తిగా సహకరించాలని కోరారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులతోపాటుగా అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు కూడా పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం

పెడన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం పూర్తయిన తర్వాత మంత్రి జోగి రమేష్ అధ్వర్యంలో పెడన పురపాలక సంఘం చైర్‌పర్సన్ బల్ల జ్ఞాన లింగ జోష్నారాణి గంగయ్య జిల్లా కలెక్టర్ రాజా బాబు, జాయింట్ కలెక్టర్ అపారజిత సింగ్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

యువ కిషోర్‌కు ఘన నివాళి

అవనిగడ్డ : ెపై ా ద ా రా బ ా ద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో సిఐఎస్ఎఫ్ బెటాలియన్‌లో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న విశ్వనాథుని యువకిశోర్ ఆదివారం గుండెపోటుతో మెట్లపై నుండి పడి మృతి చెందారు. భౌతికకాయానికి సోమవారం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు సిఐఎస్ఎఫ్ బెటాలియన్‌కు చెందిన ఎస్సై సిబ్బంది గ్రామానికి విచ్చేసి యువకిశోర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అంతకు ముందుగా అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అశ్వరావు పాలెం వెళ్లి యువకిశోర్ మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామ సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్, గ్రామ, మండలస్థాయి నాయకులు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సిఐఎస్ఎఫ్ బృందం అధికార లాంఛనాలతో యువకిశోర్ భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించారు

వంతెన స్థలం పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం

అల్లాపురం పరిధిలోని లేఅవుట్ నుంచి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలోకి వెళ్లడానికి వీలుగా ఏలూరు కాలువపై నిర్మించాల్సిన వంతెన స్థలాన్ని సోమవారం గుడివాడ ఆర్డిఓ పద్మావతి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సర్వేయర్లు పాల్గొన్నారు.

వల్లూరు హన్సికకు అభినందన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

2023 ఫలితాల్లో తోట్ల వల్లూరు మండలంలో 549 మార్కులు సాధించి మండలంలో ప్రథమ

హన్సికను అభినందిస్తున్న నాయకులు

స్థానంలో నిలిచిన వల్లూరు హన్సికను టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛారిజ వర్ల కుమార్ రాజా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అభినందించారు. వఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు నక్కలపూడి మురళి,గ్రామ మాజీ ఉప సర్పంచ్ చిరుమామిళ్ల మోహన మంజు,వల్లూరు రాంబాబు, వల్లూరు కుమార్, ఇడుపుగంటి క్రాంతి కుమార్, ఈడుపుగంటి జాన్, వల్లూరు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

కోడూరు : కోడూరు మండలం ప్రయివేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల సర్వే సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.శ్రీహరిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామ్మోహన్రావు సమాచార కమిటీ సభ్యులు సిహెచ్ వి నారాయణ కోడూరు మండల ఎలక్ట్రిషన్ యూనియన్ సమావేశం శ్రీ దాన శక్తి ఆర్యవైశ్య

ప్రార్ధన మందిరంలో జరిగింది. అనంతరం కార్మికుడు దామెర్ల సుబ్బారావు (కరెంటు సుబ్బారావు) అనారోగ్యం కారణంగా ఇటీవల మృతిచెందారు. ఆయన కుటుంబాన్ని నాయకులు పరామర్శించి ఓదార్చారు. కొంత నగదును ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ కోడూరు మండల ఎలక్ట్రిషన్ అసోసియేషన్ సభ్యుల చేతుల మీదగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యత్వం పొంది అనారోగ్యంగా గాని మరే ఇతర సమస్యలు ఉన్న ముందుగా యూనియన్ కు తెలియజేసినచో ప్రభుత్వం ద్వారా వచ్చే సహాయనిధి చేకూరేలా కృషి చేస్తామని తెలిపారు.

నిప్పుల కుంపటి

అవనిగడ్డ : గత మూడు రోజుల నుండి దివిసీమలో సూర్యుడు నిప్పులు కురిపిస్తున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు 43 నుండి 44 డిగ్రీల వరకు చేరుకున్నాయి.ఎండల తీవ్రతతో పాటు వడగాలులు కూడా తోడు కావడంతో ప్రజలు బయటికి రావాలంటే భయపడుతున్నారు.ఉదయం ఎనిమిది గంటల నుండి సూర్యుడు నిప్పులు కురిపిస్తుండగా వేడి గాలులకు రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. వృద్ధులు, చిన్నారులతోపాటు యువకులు సైతం ఈ వేడి గాలులకు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. జాతీయ రహదారులు సైతం 9 గంటలకే నిర్మానుష్యంగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో మరో మూడు నాలుగు రోజులు ఎండలు వడగాలుల తీవ్రత ఇంకా పెరగొచ్చునని వాతావరణ శాఖ హెచ్చరికలు ప్రజలను మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి.

వాకర్లకు రాగి జావ పంపిణీ

గన్నవరం : వాకర్లలో శారీరక శక్తిని పెంపొందించడానికి రాగి జావ పంపిణీ చేస్తున్నట్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలకృష్ణ, కార్యదర్శి వీసం ప్రసాద్ తెలిపారు. సోమవారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రాగి జావ పంపిణీ చేశారు. వాకర్ సభ్యులలో పలువురి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని వారి సౌజన్యంతో రాగి జావ ఇస్తున్నట్లు తెలిపారు. వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో మనిషిలో శక్తి తగ్గిపోకుండా ఉండేందుకు జావ ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాకర్లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రాధాన్యత : ఎంపిపి

పెదపారుపూడి : ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. పెదపారుపూడి మండలం వానపాముల గ్రామంలో అంతర్గత రోడ్లను సోమవారం ఆయన ప్రారంభించారు. ఎంపీపీ సురేష్ మాట్లాడుతూ పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ నిధుల నుండి రూ.12 లక్షలతో అంతర్గత రోడ్లను ప్రారంభిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో మళ్ళీ వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పాతూరి రమేష్, గోళ్ళ సోమేశ్వరరావు, పునుకొల్లు శివరామకృష్ణ, ప్రసాద్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఎం.నాగిరెడ్డి, నామా వెంకటేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న ఎంపిపి గోగం సురేష్

డెంగ్యూపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరం : కలెక్టర్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: డెంగ్యూ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వ్యాధి నివారణకు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాతీయ కీటకజనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే ప్రచార గోడ పత్రికల (వాల్ పోస్టర్ల)ను జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఆడ ఈడిస్ దోమకాటుతో వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. హఠాత్తుగా వచ్చే తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాలు, కీళ్ళనొప్పులు, ఆకలి మందగించడం, వాంతులు, చర్మంపై దద్దుర్లు వంటివి

పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ డిల్లీరావు

డెంగ్యూ వ్యాధి లక్షణాలుగా గుర్తించవచ్చునన్నారు. ఈ దోమలు పగటిపూట ఇంటి లోపల ఆవరణలో సంచరించి కుట్టడం జరుగుతుందన్నారు. వీటి నివారణకు దోమలు వ్యాప్తి చెందకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వృధా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని వాడిన టైర్లు, పనికి రాని వస్తువులు, వాడిన కొబ్బరి బొండాలు, చిప్పలు తదితర వాటిలో నిరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. నీటి ట్యాంకులపై మూతలు ఉంచాలని, మురుగునీరు, ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో ఫాగింగ్, ఆయిల్‌బాల్స్ వెదజల్లడం, వంటి చర్యల ద్వారా లార్వా వ్యాప్తి చెందకుండా నివారించ వచ్చునన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడడం ద్వారా రక్షణ పొందవచ్చునన్నారు. డెంగీ వ్యాధి నుండి రక్షణ పొందేందుకు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ప్రజల భాగస్వామ్యంతో దోమలను నివారించుకుని వ్యాధి నుండి రక్షణ పొందాలని కలెక్టర్ డిల్లీరావు అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో కె.మోహన్‌కుమార్, డియంహెచ్‌వో డా. యం సుహాసిని, ఇన్‌చార్జ్ డియంవో నరసింహ నాయక్, బయాలజిస్ట్ సూర్యకుమార్ పాల్గొన్నారు.

14 అర్జీలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్, నందిగామ ఆర్డీవో ఏ రవీంద్రరావు ప్రజల నుండి 14 అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల యొక్క సమస్యల పరిష్కారం గురించి ఆయా అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

నిబద్ధత కలిగిన నాయకుడు శేషగిరిరావు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: నిబద్ధత గల కమ్యూనిస్టు కార్యకర్త వలంకొండ శేషగిరిరావు అని అని పలువురు వక్తలు అన్నారు. పెనుగంచిప్రోలు మున్నేటి ఒడ్డున ఉన్న స్నేహ గార్డెన్‌లో సోమవారం శేషగిరిరావు సంతాప సభ నిర్వహించారు. సభకు సిపిఐ సీనియర్ నాయకులు పాటిబండ్ల లక్ష్మయ్య అధ్యక్షత వహించగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎంఎల్‌సి జల్లి విల్సన్, సిపిఐ జాతీయ సమితి సభ్యురాలు అక్కినేని వనజ, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్.కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వలంకొండ బ్రహ్మం, మాజీ ఎంపిపి పొన్నం నరసింహారావు, పద్యాల వెంకటేశ్వరరావు, సొసైటీ మాజీ అధ్యక్షులు కందిమళ్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ: "మేరీలైఫ్-మేరా స్వచ్ఛ్ షెహర్" అనే కార్యక్రమ పోస్టర్‌ను నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ సోమవారం స్థానిక కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "మేరీలైఫ్-మేరా స్వచ్ఛ షెహర్" కార్యక్రమాన్ని నగర ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉపయోగించి, నిరుపయోగంగా ఉన్న బట్టలు, పాదరక్షలు, పుస్తకాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇ-వ్యర్థాలను అందచేసినట్లయితే వాటిని పునర్వినియోగం, పునరుద్ధరించి, కొత్త ఉత్పత్తి చేయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 20న ప్రారంభించి వచ్చే నెల 5 వరకు కొనసాగుతుందన్నారు. నగరం నుంచి వచ్చే వ్యర్థాలను కొంత తగ్గించి, వ్యర్థాలు లేని నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, అదనపు కమిషనర్ (జనరల్) యం.శ్యామల, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి.రత్నావళి, సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు.సి.డి) శకుంతల , ఇతర అధికారులు పాల్గొన్నారు.

గ్యాస్ లీకై అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడికి చెందిన వంటశాలలో సోమవారం సిలెండర్ లీకై అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. వన్‌టౌన్ అర్జున వీధిలోని శృంగేరి సత్రంలో ప్రతిరోజూ అన్నప్రసాదం తయారు చేస్తుంటారు. అనంతరం ప్రత్యేక వాహనంలో మల్లికార్జున మహామండపం రెండో అంతస్తుకు తరలిస్తారు. సోమవారం శృంగేరి సత్రంలో వంట చేస్తుండగా గ్యాస్ బండ నుంచి గ్యాస్ లీకై పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. వెంటనే అక్కడ వంట చేస్తున్న మేస్త్రీలు పరుగులు తీశారు. సిలెండర్ పేలితే పెద్ద ప్రమాదం చోటుచేసుకుంటుందని భావించి ఓ వంట మేస్త్రీ వంటికి పట్టాలు కట్టుకుని ధైర్యంగా వెళ్ళి రెగ్యులేటర్ ఆపివేశాడు. దీంతో కొద్ది సేపటికి మంటలు అదుపులోకి రావటంతో అక్కడ వంట పనులు చేస్తున్న సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. రెగ్యులేటర్‌ను ఆపేందుకు ధైర్యం చేసి ముందుకు వచ్చిన వంట మేస్త్రీని తోటి దేవస్థానం సిబ్బంది అభినందించారు. గ్యాస్ లీక్ కారణం ఏమిటన్నది దేవస్థానం అధికారులు నిర్ధారించాల్సి వుంది. గ్యాస్ బండ పేలి వుంటే పెద్ద ప్రమాదం జరిగి వుండేదని, అమ్మవారి దయవల్ల తాము ప్రాణాలతో బయటపడ్డామని సిబ్బంది చెబుతున్నారు.

18 నుండి రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ది విజయవాడ చెస్ అసోసియేషన్, రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ సంయుక్తంగా ఈనెల 18 నుండి 21వ తేదీ వరకు గురునానక్‌నగర్‌లోని గేట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ సైన్సెస్ నందు ఏపిస్టేట్ సీనియర్ ఉమెన్ ఫిడే రేటింగ్ చెస్ ఛాంపియన్‌షిప్ నిర్వహించనున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ అధ్యక్షులు మాగంటి కృష్ణప్రభు తెలిపారు. గురునానక్‌నగర్‌లోని గేట్స్ ఇనిస్టిట్యూట్ నందు పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఉదయం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెస్ క్రీడలను అభివృద్ధి పరచడంతో పాటు, చెస్‌లో మరింత మంది క్రీడాకారులను తీర్చిదిద్దాలనే ఏకైక ఉద్దేశంతో తాము క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ తగిన విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పోటీలు నాలుగు రోజుల పాటు రోజుకు రెండు రౌండ్ల చొప్పున మొత్తం ఎనిమిదిరౌండ్లుగా పోటీలు జరుగుతాయన్నారు. పోటీలలో విజేతలకు రు. 50వేలు నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈటోర్నమెంట్‌లో మొదటి నలుగురు విజేతలు జూన్ 30వ తేదీ నుండి జులై 10వ తేదీ వరకు కర్ణాటకలో జరుగనున్న జాతీయ స్థాయి మహిళా చెస్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి సుమారు 100 మందికిపైగా క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో గేట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఛైర్మన్ టి.కృష్ణబాబు, రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ ఉపాధ్యక్షులు బి.రామమోహనరెడ్డి, రోటరీ క్లబ్ విజయవాడ మిడ్‌టౌన్ సెక్రటరీ కె.ఎస్.ఎన్.బాబు, విజయవాడ చెస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మనోజ్ లంకపల్లి, టోర్నమెంట్ డైరెక్టర్ ప్రదీప్ ఇంటి, టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ ఎం.రాజీవ్ పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీ పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైయస్సార్ యంత్ర సేవా పథకం ద్వారా సిహెచ్చి గ్రూపుల రైతులకు మంజూరైన వాహనాలు, వ్యవసాయ యంత్ర పరికరాలను ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల కోసం వైసిపి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. విత్తనం నుండి పంట విక్రయం వరకు రైతులకు ఉపయోగపడేలా ఆర్‌బికె కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వైఎస్సార్ రైతు భరోసా కింద ఏటా రూ.13,500 పెట్టుబడి సాయం అందిస్తున్నామని తెలిపారు. వ్యవసాయానికి అవసరమైన యంత్ర పరికరాలను కూడా ప్రభుత్వం 40 శాతం సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. అనాసాగరం, లింగాలపాడు గ్రామాలకు చెందిన రైతులకు సుమారు రూ.16 లక్షల విలువ గల వ్యవసాయ పరికరాలను అందజేశామని తెలిపారు. చందర్లపాడు మండలంలోని ఉస్తేపల్లి

గ్రామానికి చెందిన పేమ్మాడి సైదులుకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం, ఫిష్ ఆంధ్ర పథకంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త రాయితీపై మంజూరైన డీసీఎం లారీ వాహనాన్ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, వైస్ చైర్మన్ నల్లమల్లి మురళి, జడ్పీటీసీ గాదెల బాబు, ఎంపీపీ అరిగెల సుందరమ్మ, పాములపాటి రమేష్, గుడివాడ సాంబశివరావు, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు : మేయర్

ప్రజాశక్తి-విజయవాడ: అర్జీల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మేయర్, కమిషనర్ వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి అధికారులు చర్యలుతీసుకోవాలని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనేక సమస్యలతో వచ్చే ప్రజలకు ఆసరా కల్పించడానికి అధికారులు కృషి చేయాలన్నారు.తాగునీరు, డ్రైనేజీ, రహదారులు తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. గతవారం వచ్చిన సమస్యల పరిష్కారం పై కమిషనర్ అధికారులతో సమీక్షించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగంనకు

అర్జీలను స్వీకరిస్తున్న మేయర్, కమిషనర్

సంబంధించి ఏడు అర్జీలు రాగా, పట్టణ ప్రణాళిక విభాగానకు సంబంధించి ఐదు, రెవిన్యూ రెండు, పబ్లిక్ హెల్త్ విభాగం ఒకటి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు.సి.డి) రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సర్కిల్ కార్యాలయాల్లో జరిగిన స్పందన కార్యక్రమానికి ఆరు అర్జీలు వచ్చాయి.

వేసవి విజ్ఞాన తరగతులు

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల, శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం లో విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. సోమవారం 8వ రోజు విద్యార్థులకు చదవడం, కథలు చెప్పడం, పొడుపు కథలు, పాటలు డాన్స్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. తెలుగు మాస్టర్ యెస్.కె ఇస్మాయిల్ విద్యార్థులకు అచ్చులు హల్లులు నేర్పించారు. యోగా మాస్టర్ నారాయణ యోగా నేర్పినారు.. కవి,డ్రాయింగ్ మాస్టర్ నీలం సర్వేశ్వరరావు విద్యార్థులకు డ్రాయింగ్‌లో మెలుకువలు నేర్పినారు. అనంతరం విద్యార్థులు బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, చదరంగం, స్కిప్పింగ్ క్రీడలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎ. రామచంద్రుడు, రిటైర్డ్ లైబ్రేరియన్ రంగిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఐటిఐ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ కళాశాలలో వివిధ కోర్సులలో సీట్ల కొరకు ఆసక్తిగల విద్యార్థులు జూన్ 6వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపల్ యం కనకరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో అందిస్తున్న వివిధ కోర్సులలో చేరేందుకు 10వ తరగతి పాస్ అయిన విద్యార్థుల నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అడ్మిషన్ దరఖాస్తు చేయుటకు విజయవాడ గవర్నమెంట్ ఐటిఐ నందుహెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. https://iti.ap.gov.in ద్వారా అన్‌లైన్‌లో ఎటువంటి తప్పులు లేకుండా వివరాలను పూర్తి చేసి పొందుపరచాలన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు కౌన్సిలింగ్ నిర్వహించం జరుగుతుందని కౌన్సిలింగ్ సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లను తప్పక తీసుకురావాల్సి వుంటుందన్నారు. దరఖాస్తు వివరాలు సక్రమంగా లేకపోతే ప్రవేశానికి అనర్హులుగా గుర్తించడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు విజయవాడ గవర్నమెంట్ ఐటిఐ కళాశాల, 9490639639, 7780429468 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు వీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గాని లేదా క్రింది నెంబర్‌కు గాని సంప్రదించగలరు.

సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి

స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.

94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.